# సాగి కమలాకర శర్మ

| Prof. Sagi Kamalakara Sharma<br>ఆచార్య సాగి కమలాకర శర్మ | |
|---|---|



ఆచార్య సాగి కమలాకర శర్మ

| | |
|---|---|
| **జననం** | గ్రామం : జువ్విగూడెం, మండలం : నార్కట్ పల్లి, జిల్లా : నల్గొండ |
| **నివాస ప్రాంతం** | హైదరాబాద్ భారత దేశము |
| **వృత్తి** | తెలుగు ఆచార్యులు |
| **ఉద్యోగం** | ఉస్మానియా విశ్వవిద్యాలయము |
| **ప్రసిద్ధి** | సంపాదకులు, జ్యోతిష్కులు |
| **మతం** | హిందూ |
| **తండ్రి** | సాగి జానకి రామశర్మ |
| **తల్లి** | సాగి స్వరాజ్య లక్ష్మి |
| **వెబ్‌సైటు** | |

http://sksastro.blogspot.in//

**ఆచార్య సాగి కమలాకర శర్మ** (Prof. Sagi Kamalakara Sharma) సంపాదకులు, జ్యోతిష్కులు. ప్రస్తుతం ఈయన తెలుగు శాఖ, ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.[1]

## జీవిత విశేషాలు

ఆచార్య సాగి కమలాకర శర్మ సాగి జానకి రామశర్మ, స్వరాజ్య లక్ష్మి దంపతులకు నల్గొండ జిల్లాలో జన్మించాడు. మూసీ, జ్యోతిర్వాస్తు విజ్ఞానం మాసపత్రికలకు సంపాదకులుగా వ్యవహరిస్తున్నారు.

## విద్యాభ్యాసం

అతను తెలుగు, సంస్కృతం, జ్యోతిషం,యోగ, తత్వశాస్త్రం విభాగాల్లో స్నాతకోత్తర విద్య, ప్రాకృతం, జర్నలిజం విభాగాల్లో పిజి డిప్లొమా పూర్తి చేసి తెలుగులో జ్యోతిర్మయం వాఙ్మయం (ప్రాచీనాంధ్ర సాహిత్యములో జ్యోతిష విజ్ఞానం) అనే అంశంపై పరిశోధన చేసి 2004లో ఉస్మానియా విశ్వవిద్యాలయము నుంచి డాక్టరేట్ పొందారు.[2]

## సాహిత్య ప్రస్థానం

ప్రపంచ తెలుగు మహాసభల ప్రభావం వల్ల తెలుగు సాహిత్యంలో ఎన్నో కొత్త పుస్తకాలు వెలువడ్డాయి. మాస పత్రికలు రంగులు మార్చుకుని, పేజీలు పెంచుకుని నిత్యంకంటే కొత్తగా సాహిత్యం, భాష మూలలను వెలికితీసి ప్రత్యేక సంచికలుగా పరిఢవిల్లాయి. వీటిలో తెలంగాణ సాహిత్య అకాడమి సహాయం పొందినవి కొన్ని. అందులో ఒకటి 'మూసీ' మాస పత్రిక. ఈ పత్రిక 'ఆలోకనం' (31 జిల్లాల సాహిత్యం, చరిత్ర, సంస్కృతీ సమాహారం) పేరుతో బృహత్ గ్రంథాన్ని వెలువరించింది. దీనికి సంపాకునిగా సాగి కమలాకర శర్మ ఉన్నాడు. ప్రతి జిల్లా నుండి ఒక రచయితను ఎంచుకుని 'ఆలోకనం' కోసం అన్ని అంశాలతో కూడిన ఒక వ్యాసాన్ని రాయించాడు. ఆ 31 వ్యాసాల సమాహారమే ఈ గ్రంథం. ఇందులో అన్ని జిల్లాలకు 'ఈ పేరెందుకు?' తో మొదలుపెట్టి జిల్లా పరిధి, వనరులు, నేలలు, అడవులు, నదులు, ప్రాజెక్టులు, జనాభా, అక్షరాస్యత, జిల్లా చరిత్ర, సంస్కృతి, ఆచారాలు, పండగలు, కళలు, జాతరలు, సాహిత్యం, సాహిత్య సంస్థలు, దర్శనీయ ప్రదేశాలు, ముఖ్య దేవాలయాలు మొదలైన అంశాలను సమకూర్చి ఒక గ్రంథంగా వెలువరించింది. ఈ గ్రంథం అంతా ఏకరూపతను సంతరించుకుంది. ఏ జిల్లా వ్యాసాన్ని తీసినా ఒకే రూపంగా కనిపిస్తుంది. రచయితలు అందరు ఒకే విధంగా రాయడం అనేది అసాధ్యం. అంటే సంపాదకుల శ్రమ స్పష్టంగా వ్యక్తమౌతుంది. ప్రతి జిల్లాకు మ్యాపు, చారిత్రక ప్రదేశాలు, దేవాలయాలు, కొంతమంది వ్యక్తుల చిత్రాలు రంగుల కాగితాలతో వేయడం వల్ల 'ఆలోకనం' చదువరులను మరింత అలరిస్తుందని అనిపిస్తుంది. సంపాదకుల ముందుమాట ప్రకారం "జిల్లాల సర్వస్వాలు తయారు చేయడానికి ముందుగా అక్కడ మనకు లభించే సమాచారాన్ని గమనించాలంటే ఒక ముందు చూపు అవసరంగా భావించి తలపెట్టిన గ్రంథము మాత్రమే..." అని రాసారు. అంటే ఇవి పూర్తి సమగ్రమని కాదు. కాని ఈ వ్యాసాల ఆధారంగా ఆయా వ్యాసరచయితల సహాయాలతో 31 జిల్లాల సర్వస్వాలకు, సాహిత్య సంచికలకు శ్రీకారం చుట్టినట్లు ఈ మాటల వల్ల తెలుస్తుంది.

## రచనల జాబితా

1. 2003 జ్యోతిష కమలాకరం, తేజశ్రీ ప్రచురణలు, హైదరాబాద్
2. 2003 జానపదుల జ్యోతిర్విజ్ఞానం, తేజశ్రీ ప్రచురణలు, హైదరాబాద్
3. 2005 జ్యోతిర్మయం వాఙ్మయం, తేజశ్రీ ప్రచురణలు, హైదరాబాద్

4. 2006 అందరికీ జ్యోతిషం, వేద సంస్కృతి పరిషత్ ప్రచురణ, హైదరాబాద్ (కన్నడ భాషలోకి కూడా అనువదితం)
5. 2012 సాహిత్యం - జ్యోతిషం, తెలుగు అకాడమీ ప్రచురణ, హైదరాబాద్
6. 2012 జ్యోతిష కిరణం, జ్యోతిర్వాస్తు విజ్ఞాన సంస్థ ప్రచురణ, హైదరాబాద్
7. 2012 జ్యోతిషం - పరిశోధన, (సహ రచయిత), జ్యోతిర్వాస్తు విజ్ఞాన సంస్థ ప్రచురణ, హైదరాబాద్
8. 2012 ఆధునిక కాలంలో మేలాపకం, (సహ రచయిత), జ్యోతిర్వాస్తు విజ్ఞాన సంస్థ, హైదరాబాద్
9. 2015 నాగరత్నమాల, (అనువాదం), తెలంగాణ ప్రభుత్వం ప్రచురణ
10. 2016 పుష్కర కృష్ణవేణి, (సహ రచయిత), తెలంగాణ ప్రభుత్వం ప్రచురణ
11. 2017 ఇదీ జ్యోతిషమంటే, జ్యోతిర్వాస్తు విజ్ఞాన సంస్థ ప్రచురణ, హైదరాబాద్
12. 2022 శ్రీకరం (వైజ్ఞానిక కోణంలో శ్రీసూక్తం), వేద సంస్కృతి పరిషత్ ప్రచురణ
13. 2022 కమలాకరం-1, (మూసీ సంపాదకీయాలు), వేద సంస్కృతి పరిషత్ ప్రచురణ
14. 2022 పరాత్పరం - 1, (అమృత భావనలు), వేద సంస్కృతి పరిషత్ ప్రచురణ

## సంపాదకత్వం

1. 2011 సంపాదకులు, మేదినీ జ్యోతిషం - ప్రపంచ గోచారం, జ్యోతిర్వాస్తు విజ్ఞాన సంస్థ, హైదరాబాద్
2. 2012 సంపాదకులు, వైద్యం - జ్యోతిషం, జ్యోతిర్వాస్తు విజ్ఞాన సంస్థ, హైదరాబాద్
3. 2013 సంపాదకులు, శాంతి ప్రక్రియలు, జ్యోతిర్వాస్తు విజ్ఞాన సంస్థ, హైదరాబాద్
4. 2014 సంపాదకులు, పంచమ భావం, జ్యోతిర్వాస్తు విజ్ఞాన సంస్థ, హైదరాబాద్
5. 2014 సంపాదకులు, కదంబం (తెలుగు సాహిత్య ప్రక్రియలు), మూసీ సాహిత్య మాస పత్రిక, హైదరాబాద్,
6. 2016 సంపాదకులు, వివాహ మేలాపకం, జ్యోతిర్వాస్తు విజ్ఞాన సంస్థ, హైదరాబాద్
7. 2016 సభ్యులు, సంపాదక మండలి, భద్రాచల రామదాసు సాహిత్యామశీలన, తెలుగుశాఖ, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఖైరతాబాద్, హైదరాబాద్ఐ, ISBN 978-81-931105-3-5
8. 2017 సంపాదకులు, వివాహ వైభవం - గ్రహ ప్రభావం, జ్యోతిర్వాస్తు విజ్ఞాన సంస్థ, అనకాపల్లి
9. 2017 సంపాదకులు, ఆనంద జ్యోతి, జ్యోతిర్వాస్తు విజ్ఞాన సంస్థ, హైదరాబాద్
10. 2017 సంపాదకులు, ఆలోకనం (తెలంగాణ 31 జిల్లాల సంక్షిప్త సమాచార దీపిక), మూసీ సాహిత్య మాస పత్రిక, హైదరాబాద్ - డిసెంబర్ 2017, ISBN 978-93-87173-04-0
11. 2019 సభ్యులు, సంపాదకమండలి, శతవాసంతిక (ఉస్మానియా విశ్వవిద్యాలయం శతజయంతి ఉత్సరం ప్రత్యేక సంచిక), తెలుగు శాఖ, ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాద్, ISBN 978-81-931198-3-9
12. 2020 సభ్యులు, సంపాదక మండలి, ఉస్మానియా జ్ఞాపకాలు (తెలుగు శాఖ పరిశోధక విద్యార్థుల స్పందనలు), తెలుగు శాఖ, ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాద్

13. 2021సభ్యులు, సంపాదక మండలి, వివేచన (ఉస్మానియా తెలుగు శాఖ శతాబ్ది ప్రత్యేక సంచిక, 28 వ సంచిక), తెలుగు శాఖ, ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాద్, ISBN 978-81-954991-0-6
14. 2022 సభ్యులు, సంపాదక మండలి, ఉస్మానియా సంశోధిత మహాభారతము - పీఠికలు, తెలుగు శాఖ, ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాద్, ISBN 978-81-954991-1-0
15. జ్యోతిష విజ్ఞాన సర్వస్వం, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం వారి గ్రంథానికి సంపాదకత్వం (నిర్మాణంలో).

- ఇంకా జ్యోతిర్వాస్తు, షష్ఠ్యబ్దీసు శత జయంతి సంచిక, పుష్కర కిరణం, నిత్యజీవితంలో జ్యోతిషం, భారతీయం, శరత్కిరణం, దివ్యభారతి, జ్యోతిర్దర్శనం, తెలుగు సంస్కృతి, సుచరిత, మన తెలుగు వంటి ఎన్నో జ్యోతిష, చారిత్రక, సాహిత్య సంపుటాలకు ప్రధాన సహాయ సంపాదకునిగా కొనసాగుతున్నారు. అంతేకాకుండా అంతార్జాతీయ సదస్సులో 10, జాతీయ సదస్సులో 41, వివిధ సాహిత్య సదస్సులలో అతిథి ఉపన్యాసాలు 21, ఇవేకాకుండా దాదాపు 300 వ్యాసాలు, సంపాదకీయాలు మూసీ మాసపత్రిక, జ్యోతిర్వాస్తు విజ్ఞానం మాసపత్రికలో వివిధ దిన మాసపత్రికలో వీరి యొక్క వ్యాసాలు ప్రచురితం అయ్యాయి.

## పత్రికా సంపాదకత్వం

1. సంపాదకుడు, మూసీ తెలుగు మాస పత్రిక, హైదరాబాద్, 20 సంవత్సరాలుగా (తెలుగు సాహిత్య పరిశోధనాత్మక మాస పత్రిక) యుజిసి కేర్ లిస్ట్ లోని పత్రిక, ఐఎస్ఎన్ సంఖ్య - 2457-0796.
2. సంపాదకుడు, జ్యోతిర్వాస్తు విజ్ఞానం మాస పత్రిక, హైదరాబాద్, 2010 - 2019, (జ్యోతిష పరిశోధనా వ్యాస మాన పత్రిక) ఐఎస్ఎస్ సంఖ్య - 2581 -3099,

## పురస్కారాలు

1. 1996 రామరాజు జానపద విజ్ఞాన పురస్కారం , జానపద సాహిత్య పరిషత్తు, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్.. (జానపదుల జ్యోతిష విజ్ఞానం- సామెతలు, పొడుపుకథలు, నమ్మకాలలో) అనే పరిశోధనా గ్రంధానికి
2. 2006 రాష్ట్రీయ వికాస శిరోమణి పురస్కారం (ఉగాది జ్యోతిష పురస్కారం) - 2006, ఢిల్లీ తెలుగు అట్లాడమీ వారిచే
3. 2008, 2012 లలో, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గురుపూజా పురస్కారం, బాసర సరస్వతీ అమ్మవారి సన్నిధిలో, గురుపౌర్ణిమ
4. 2008 ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉగాది పండిత సత్కారం, శ్రీవిరోధి నామ సంవత్సర పంచాంగపఠనం, హైదరాబాద్
5. 2009 ఉత్తమ అధ్యాపక పురస్కారం, కమలాకర లలిత కళా భారతి ట్రస్ట్, హైదరాబాద్,

6. 2014 కీ.శే. వేంకటరావు వంతులు స్మారక 'ధార్మిక సాహిత్య పురస్కారం, రంగారెడ్డి జిల్లా
7. 2015 తెలంగాణ ప్రభుత్వ ఉగాది జ్యోతిష పండిత సత్కారం, రవీంద్ర భారతి, హైదరాబాద్
8. 2018 'తాడ్వాయి నరసింహారెడ్డి స్మారక పురస్కారం', సర్వ వైదిక సంస్థానం, కరీంనగర్, నవంబర్
9. 2019 'శ్రీమతి ఇల్లిందల సరస్వతి - శ్రీ సీతారామారావు స్మారక సాహిత్య పురస్కారం" కమలాకర లలిత కళాభారతి ట్రస్ట్, హైదరాబాద్
10. 2022 'మాటేటి రామప్ప స్మారక కీర్తి పురస్కారం', పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాద్

## బిరుదులు, సత్కారాలు

1. 1995 ఆంధ్రభాషా భూషణ - విద్యాసంవర్ధినీ పరిషత్, మద్రాసు
2. 1994 జ్యోతిష ప్రవీణ - ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఆస్ట్రాలాజికల్ సైన్సెస్
3. 1996 జ్యోతిష విశారద - ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ట్రోలాజికల్ సైన్సెస్
4. 1999 జ్యోతిష మనీషి - ఆసియన్ ఆస్ట్రాలజర్స్ అసోసియేషన్
5. 2000 దైవజ్ఞరత్న - విశ్వ సనాతన ధర్మ సంస్థ, హైదరాబాద్

- 06. 2005 జ్యోతిష శిరోమణి - అఖిల భారత జ్యోతిష సమ్మేళనం, హైదరాబాద్

1. 2006 జ్యోతిష మార్తాండ - ఆర్ష విద్యా పరిషత్, భాగ్యనగరం
2. 2006 అతీంద్రియ శక్తి సంపన్నులు - అతీంద్రియ విజ్ఞాన పరిశోధనా సంస్థ, భాగ్యనగరం
3. 2008 జ్యోతిర్విద్యా భూషణ - జ్యోతిర్వాస్తు విజ్ఞాన సంస్థ, హైదరాబాద్
4. 2008 జ్యోతిష ఆరాధక - జ్యోతిర్వాస్తు విజ్ఞాన సంస్థ, హైదరాబాద్
5. 2008 దైవజ్ఞ భాస్కర - గ్రహవాణి, స్టార్ ఆస్ట్రాలజికల్ రిసెర్చ్ సెంటర్, హైదరాబాద్
6. 2008 ఆధ్యాత్మిక రత్న - మహాకామేశ్వరీ పీఠం, విశాఖపట్నం
7. 2009 సాహితీ జ్యోతిషు రత్నాకర - శ్రీ గాయత్రీ, జ్యోతిష, విద్యా, సాంస్కృతిక కళాపీఠం
8. 2014 జ్యోతిష విజ్ఞాన మార్తాండ - జెకెఆర్ ఆస్ట్రో రిసెర్చ్ ఫౌండేషన్
9. 2014 జ్యోతిష మణి భూషణ - శ్రీ శ్వేతార్క గణపతి దేవాలయం, వరంగల్
10. 2020 జ్యోతిష శాస్త్ర విద్వన్మణి సనాతన ఆర్ష వాఙ్మయ పరిశోధనా కేంద్రం, హైదరాబాద్
11. 2022 జ్యోతిష విద్యా భాస్కర - యూనివర్సల్ రీసర్చ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రో & అక్కల్ట్ సైన్సెస్, హైదరాబాద్